గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ బి.శివ శంకర్ రావు

యఫ్.సి.ఏ.ఎమ్.పి.నెం.22/2015 మరియు ఎఫ్.సి.ఏ.నెం.8/2015

తీర్పు: (తీర్పు వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి)

అప్పీలుదారు భర్త సెక్షన్ 13(1) (ఐఎ) (ఐఐఐ) హిందూ వివాహ వివాహ చట్టం 1955 ప్రకారం మానసిక అస్వస్థత,పరిత్యాగం ఇంకా క్రూరత్వం వంటి అంశాల నేపధ్యంలో డిక్రీ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దాఖలు చేసిన ఎఫ్.సి.ఓ.పి.నెం.99/2010, 30-12-2013. తేదిన కుటుంబ న్యాయస్థానం (అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి, కరీంనగర్ పిటిషన్ను కొట్టివేసూ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ అప్పీలుదారు -భర్త ఎఫ్.సి.ఏ.నెం. 8/2005 కుటుంబ న్యాయస్థానం చట్టం, 1984లోని సెక్షన్ 19 కింద దాఖలు చేశారు.

**2.** అప్పీలు స్వీకరణ దశలో ఉండగానే, ప్రతివాది /భర్త ఉమ్మడి ఒప్పంద తీర్మానం నమోదు చేసి దాని ప్రకారం విడాకుల డిక్రీని మంజూరు చేయాల్సిందిగా కోరుతూ ఆర్డర్ 23, రూల్స్ 1 మరియు 3 సి.పి.సి. కింద, ఎఫ్.సి.ఏ.యం.పి.నెం.22/2015 పిటిషన్ను దాఖలు చేశారు. తమ తమ న్యాయవాదుల సంతకాలతోను, ఇరు పార్టీల సంతకాలతోను ఉన్న సదరు ఉమ్మడి ఒప్పంద తీర్మానం తేది.25-01-2015 న పిటిషన్ను జత పరిచారు. ఆ ఒప్పంద తీర్మానంలో తెలిపిన వివరాల ప్రకారం, ఇరు వర్గాల శ్రేయోభిలాషులు, పెద్దల మధ్యవర్తిత్వంతో తాము సామరస్యముగా సమస్యలు పరిష్కరించుకున్నారని, ప్రతివాది /భార్య శాశ్వత మనోవర్తి కింద, స్త్రీ ధనం తిరిగి ఇవ్వడానికి మరియు తమ వైవాహిక బాంధవ్యం వల్ల సంభవించే సంపూర్ణ హక్కుల పరిష్కారానికి

సంబంధించి రూ.5,16,000/- స్వీకరించడానికి ఒప్పుకున్నారు. దానిలో ఇంకా ఉన్న అంశాలు. అప్పీలుదారు/ భర్త బంగారం మరియు వెండి సామగ్రి మధ్యవర్తుల దగ్గర జాబితా ప్రకారం, డిపాజిట్ చేయడానికి గాను మరియు ప్రతివాది/భార్య మల్లియాల్ పోలీసు స్టేషన్ లో నమోదైన ఎఫ్.ఐ.ఆర్. నెం.107/2010 ను ఉపసంహరించుకోవడానికి అంగీకరించారు.ఇంకా ఇరు పక్షాలు సదరు ఉమ్మడి ఒప్పంద తీర్మానం తేది.25-01-2015 లోని అంశాలకు కట్టుబడి తమ వివాహం రద్దు పరచుకోవడానికి నిశ్చయించుకున్నట్లు గాను వివరించబడింది.

**3.** కేసు విచారణకు పిలిచినపుడు ఇరు పక్షాలు వాళ్ల వాళ్ల న్యాయవాదులతో హాజరయ్యారు. న్యాయవాదులు ఆయా కక్షిదారులను గుర్తిస్తూ వాళ్లు నివేదించిన ఒప్పంద తీర్మానం ప్రకారం వాళ్ల వివాహం రద్దు చేసి విడాకుల డిక్రీని మంజూరు చేయవలసిందిగాను తదనుసారం అప్పీలు పరిష్కరించవలసింది గాను అభ్యర్ధించారు.ఈ క్రమంలో అప్పీలుదారు/భర్త రూ.5,16,000/- డిమాండ్ డ్రాఫ్ట్ నెం.127605 తేది. 28-01-2015. ఇండియన్ బ్యాంక్, కరీంనగర్ శాఖలో చెల్లింపు జరిగే విధంగా ప్రతివాది /భార్య పేరు మీద శాశ్వత మనోవర్తి కింద మరియు సంపూర్ణ హక్కుల పరిష్కార నిమిత్తం ప్రతివాది/భార్యకు అందజేశాడు.ప్రతివాది/భార్య దీన్ని స్వీకరించారు.

**4.** ఇరువర్గాలు ఒక ఒడంబడికకు వచ్చినందున, 25-01-2015 తేది ఉమ్మడి ఒప్పంద తీర్మానాన్ని అనుసరించి ఎఫ్.సి.ఏ.యం.పి.నెం. 22/2015 ను అనుమతించడమైనది.పర్యవసానంగా, ఎఫ్.సి.ఏ.నెంబరు. 8/2015 లో ఉమ్మడి ఒప్పంద తీర్మానం తేది.25-01-2015లో నిర్ధేశించిన ప్రకారం పరిష్కరించబడి అప్పీలుదారు మరియు ప్రతివాదుల వివాహం రద్దు అమలు అయినట్లు నిర్ణయించడమైనది.ఉమ్మడి ఒప్పంద తీర్మానం, తేది.25-01-2015 డిక్రీలో అంతర్భగంగా చేయబడింది.

**5.** ఫలితంగా, అప్పీలులో దాఖలు కాబడ్డ పిటిషనులు ఏమైనా మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఆర్. సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి, డా. బి. శివ శంకర రావు

తేదీ : 29-01-2015